| | |
|---|---|
| **Publication : Sakshi** | **Subject : AVI Press Conference Chennai** |
| **Date of Publish : 16th July 2018** | **Edition :Chennai** |

# సాక్షి

# 'ఈ' సిగరెట్‌తో ఇబ్బంది లేదు

- అవగాహన లేకుండానే నిషేధం
- రాష్ట్ర ఆరోగ్యకార్యదర్శికి విన్నపం

**సాక్షి ప్రతినిధి, చెన్నై:** సాధారణ సిగరెట్లతో పోల్చుకుంటే 95 క్షేమకరమైన ఎలక్ట్రానిక్ సిగరెట్లతో (ఈ-సిగరెట్) ఎలాంటి ఇబ్బందులు కలగవని అసోసియేషన్ ఆఫ్ వేపర్స్ ఇండియా (ఏవీఐ) డైరెక్టర్లు సామ్రాట్ చౌదరి, ప్రతీక్‌గుప్త హామీ ఇచ్చారు. చెన్నైలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ధూమపానం వల్ల దుష్పరిణామాలు ఏర్పడుతున్నా దూరం కాలేనివారు ఎందరో ఉన్నారు. ఇలా సిగరెట్‌కు బానిసలైన వారికి సురక్షితమైన ప్రత్యామ్నాయమే 'ఈ-సిగరెట్స్'. సిగరెట్ తాగిన అనుభూతికి ఏమాత్రం తక్కువ కాకుండా ఉండడమే ఈ సిగరెట్స్‌లోని ముఖ్యమైన అంశం. పైగా ఆస్మా, కీళ్లనొప్పులు వంటి రుగ్మతల నుంచి విముక్తి పొందవచ్చు. పాశ్చాత్యదేశాల్లో ఈ సిగరెట్ వినియోగం బాగా ప్రాచుర్యం పొందింది. అయితే తమిళనాడు ప్రభుత్వ వైద్య, ఆరోగ్య కార్యదర్శి డాక్టర్ రాధాకృష్ణన్ తమ ఉత్పత్తులను నిషేధించడంతో మీడియా ముందుకు రావాల్సి వచ్చింది. ప్రభుత్వ తరఫున తమ ఉత్పత్తులను



రాష్ట్ర హోం శాఖ కార్యదర్శికి సమర్పించనున్న పరిశోధనా పత్రాలను చూపుతున్న ఏవీఐ డైరెక్టర్లు సామ్రాట్ చౌదరి, ప్రతీక్‌గుప్త

ఎవ్వరూ పరిశీలించలేదు, పరీక్షలు చేయలేదు, కనీసం కంటితో కూడా చూడకుండానే నిషేధం విధించారు. పొగతాగరాదంటూ దేశస్థాయిలో ప్రచారం చేస్తూనే పొగాకు ఉత్పత్తుల అమ్మకాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. అయితే ఎలాంటి దుష్పరిణామాలకు తావులేని ఈ సిగరెట్ మాత్రం ప్రమాదకరం అనడం ఆశ్చర్యకరం. ఈ సిగరెట్‌పై ఎన్నో పరిశోధనలు చేశాం, దేశంలోని ఎంతోమంది ఈ సిగరెట్ వినియోగదారులను కలుసుకుని అభిప్రాయాలను సేకరించాం. 2,300 పరిశోధనా పత్రాలతో రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యకార్యదర్శిని శుక్రవారం కలుస్తున్నాం. ఈ-సిగరెట్‌పై నిషేధం తొలగిపోతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.